## జగిత్యాల సభ సైడ్‌లైట్స్

- తెలు విజయ కళాకారుల బృందం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పాడిన పాటలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పలువురు దరువేయడం కనిపించింది.
- వేదికపై కేటీఆర్‌తో పలువురు సెల్ఫీలు తీసుకొనేందుకు పోటీ పడ్డారు.
- సభ ముగిసిన తర్వాత మంత్రులు బస్సులో బయల్దేరుతుండగా ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి వెళ్లి బై..బై..చెప్పడం కనిపించింది.
- మహమూద్‌అలీ, ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ తమ ప్రసంగాల్లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పేరు పలకగానే పెద్ద సంఖ్యలో ప్రజలు చప్పట్లు కొడుతూ ఈలలు వేశారు.
- జగిత్యాలలో బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలైందని.. ప్రజలు జై తెలంగాణ అనాలని కేటీఆర్ ఇచ్చిన పిలుపునకు స్పందిస్తూ ప్రజలు దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు.
- సభలో మాట్లాడే ముందు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక నాయకుల పేర్లను పలుకని వారు దయచేసి లోలోపలే తిట్టుకోవాలని కేటీఆర్ అనడంతో సభలో ఒక్కసారిగా నవ్వులు విరబూశాయి.
- కాంగ్రెస్ ఖతం.. జీవన్‌రెడ్డి ఖతం అని కేటీఆర్ అనడంతో ప్రజలు చప్పట్లు కొట్టారు.
- ఎమ్మెల్యే సంజయ్ కంటి ఆపరేషన్ చేయని ఊరు లేదని కేటీఆర్ అనడంతో ప్రజలు ఉత్సాహంగా కరతాళధ్వనులు చేశారు.

**- జగిత్యాల కలెక్టరేట్/రాయికల్/జగిత్యాల అర్బన్, అక్టోబర్ 3**

## ధర్మపురిలో

- మధ్యాహ్నం 2.25 గంటలకు హెలికాప్టర్ ద్వారా ధర్మపురికి చేరుకున్నారు..
- 2.35 గంటలకు రూ.8.50 కోట్లతో నిర్మించిన మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.
- 2.45గంటలకు రూ.247.86 కోట్లతో నిర్మించిన పైలాన్‌ను ఆవిష్కరించారు..
- 2.55 గంటలకు ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకోగానే జనం నీరాజనం పట్టారు. డప్పుచప్పుళ్లు, టపాసుల మోతల మధ్య వేదికపైకి మంత్రి కేటీఆర్ చేరుకున్నారు..
- 3.32 నిమిషాలకు ప్రజలను ఉద్దేశించి 35 నిమిషాల పాటు మాట్లాడారు.
- 4.20 గంటలకు హెలిప్యాడ్ వద్దకు చేరుకొని హెలికాప్టర్ ద్వారా సిరిసిల్లకు బయలుదేరారు.

## కేటీఆర్‌కు కొప్పుల మూడు విన్నపాలు

- గోదావరి నది ఒడ్డున ఉన్న పట్టణానికి చెందిన కొంతభాగం ప్రజలు వర్షాకాలంలో వచ్చే గోదావరి వరదలకు పడుతున్నారు. పట్టణంలో బ్రాహ్మణవాడ, గంపలవాడ, కుమ్మరివాడ, బోయవాడ ప్రజలు వరదలు వచ్చిన సందర్భంలో నాలుగైదు రోజులు ఇండ్లు వదిలి పునరావాస కేంద్రాలకు వెళ్తున్నారు. అయితే ఈ సమస్యకు పరిష్కార మార్గంగా వరద నీరు ఇండ్లకు చేరకుండా గోదావరి ఒడ్డున ఒక బలమైన రక్షణ గోడ నిర్మాణానికి నిధులు ఇవ్వాలి.
- నియోజకవర్గంలో ఎస్సీ విద్యార్థులు కోసం ఐటీఐ కళాశాలను ఏర్పాటు చేయాలి.
- ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, బీర్‌పూర్ మండలాలను కలుపుకొని ఎస్టీవో కార్యాలయం ఏర్పాటుపై సీఎం దృష్టికి తీసుకెళ్లాలి.

**- ధర్మపురి, అక్టోబర్ 3**



ధర్మపురిలో సభకు ఫ్లకార్డులతో వస్తున్న మహిళలు



మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు సంజయ్‌కుమార్, విద్యాసాగర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

# రామన్నకు నీరాజనం

**■ జగిత్యాల, ధర్మపురిలో జేజేలు ■ ఘన స్వాగతం పలికిన మంత్రి, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు**
**■ జగిత్యాల, ధర్మపురిలో ప్రగతి నివేదన సభ సక్సెస్**

జగిత్యాల, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ)/ జగిత్యాల అర్బన్/ ధర్మపురి : జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం కోసం జగిత్యాలకు వచ్చిన రాష్ట్ర మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమీపంలోకి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. వారికి రాష్ట్ర సాంఘిక, మైనార్టీ, దివ్యాంగుల, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, సుంకె రవి శంకర్, బాల్క సుమన్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని, కరీంనగర్ ఐజీ చంద్రశేఖర్, కలెక్టర్ యాస్మిన్ బాషా, ఎస్పీ ఎగ్గడి భాస్కర్, కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. మంత్రి కేటీఆర్, హోం శాఖ మంత్రి మహమూద్ అలీ హెలిప్యాడ్ నుంచి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి వెళ్లారు. ఎమ్మెల్సీలు భానుప్రసాద్‌రావు, ఎల్ రమణ, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, డీసీఎంఎస్ చైర్మన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు గోలి శ్రీనివాస్, మోర హన్మాండ్లు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

### ధర్మపురిలో సక్సెస్

ధర్మపురి పట్టణంలోని నిర్వహించిన ప్రగతి నివేదన సభ విజయవంతమైంది. మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సభకు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. 25 వేల మంది సభకు హాజరుకావచ్చని బీఆర్ఎస్ నాయకులు అంచనావేయగా అంతకుమించి 40వేల నుంచి 50 వేల వరకు జనం తరలివచ్చారు. కళాశాల మైదానం కిక్కిరిసిపోగా జనం జాతీయ రహదారిపై, పటేల్ విగ్రహం నుంచి వివేకానంద విగ్రహం వరకు, అక్కడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఉండిపోయారు. పోలీసులు వాహనాలను ముందస్తుగానే కొంత దూరంలోనే ఆపేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రశాంతంగా సభ ముగిసింది. సభకు తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలకు మంత్రి ఈశ్వర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గురుకులాల కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్, డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీలు బాదినేని రాజేందర్, బత్తిని అరుణ, రాజేందర్‌రావు, సుధారాణి, ఎంపీపీలు బాదినేని రాజమణి, చిట్టిబాబు, లక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఆర్మీఎస్ మండల కన్వీనర్ సౌళ్ల భీమయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు, రమణరావు తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురిలో కేటీఆర్‌కు జ్ఞాపికను అందిస్తున్న డీసీఎమ్మెస్ చైర్మన్



జగిత్యాలలో సభకు హాజరైన జనం



ధర్మపురి: ప్రగతి నివేదన సభకు హాజరైన జనం



కలెక్టరేట్ : ఎస్పీ ఛాంబర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాల టౌన్: చేపలు విక్రయిస్తున్న వ్యక్తిని పలుకరిస్తున్న మంత్రి కేటీఆర్



ధర్మపురి: మాతాశిశు సంరక్షణ కేంద్రంలో సూపరింటెండెంట్‌కు బాధ్యతలు అప్పగిస్తున్న మంత్రులు కేటీఆర్, ఈశ్వర్



ధర్మపురి: దవాఖానలో రిబ్బన్ కట్ చేస్తున్న మంత్రులు



ధర్మపురి: మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్



ధర్మపురి: బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు



జగిత్యాల : కలెక్టర్ యాస్మిన్ బాషాతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్